క్లుప్తంగా

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



సిరికొండ: దివ్యాంగుల పింఛన్ పెంచినందుకు మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చిత్ర పటాలకు ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు తీనేటి నర్సారెడ్డి, ఎంపీటీసీ గోవర్ధన్, రైతు విభాగం మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, మహిపాల్, బుచ్చన్న, శ్రీనివాస్, బక్కన్న పాల్గొన్నారు.

ఫోన్ రికవరీ



సిరికొండ: పోగొట్టుకున్న ఫోన్‌ను పోలీసులు రికవరీ చేసి బాధితుడికి అప్పగించారు. ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామానికి చెందిన చెప్యాల సుదర్శన్ తన సెల్‌ఫోన్‌ను పాగొట్టుకున్నాడు. సిరికొండ పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫోన్‌ను గుర్తించారు. ఎస్సై రమేశ్ ఆదివారం బాధితుడికి అందించారు. కానిస్టేబుల్ రాకేష్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఖలీల్‌వాడి: నగరంలోని కోజాకాలనీకి చెందిన దాదాపు 200 మంది ఆదివారం మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం కృషి చేయాలని సంజయ్ వారికి సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువులు తగ్గిస్తామని, రూ.500కే గ్యాస్ సిలెండర్, నిరుద్యోగ భృతి, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని వెల్లడించారు.

శాంతి భద్రతలు పరిరక్షించాలి



సిరికొండ: మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రమేష్‌ను గడ్కోల్ గ్రామానికి చెందిన ఎస్సీ సంఘం యువకులు ఆదివారం సన్మానించి శాంతి భద్రతలు పరిరక్షించేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలపై వారు ఎస్సైతో చర్చించారు. కార్యక్రమంలో కట్ట సురేష్, తిలక్, పవన్, ప్రవీణ్, సురేందర్, దీపక్, జ్ఞానేందర్, క్రాంతికుమార్, కళ్యాణ్, సుభాష్ పాల్గొన్నారు.

ఐఐటీ ర్యాంకర్లకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: ఐఐటీలో ఉత్తమ ర్యాంకు సాధించిన కుర్లేవు రాజేష్, జలిగమ రవితేజలను శ్రీ లక్ష్మీ చేయూత సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు వంగల రమణా చారి, లక్ష్మణ్, భూషణ్ చారి, వేణుగోపాల్ రావ్, శ్యామ్ కుమార్, ధీరజ్ అగర్వాల్, పూర్ణ చందర్, కృష్ణమూర్తి, నరహరి లింగ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

నిజామాబాద్‌అర్బన్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉద్యమ కార్యచరణ కరపత్రలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు బద్రినాద్, కిషన్‌రెడ్డి, శివాజీ, మధుసూధన్, నగేష్, బ్రహ్మం,రవి, ప్రవీణ్, సంతోస్, సత్యం, చక్రధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరామర్శ

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): మండలంలోని తాడెం గ్రామానికి చెందిన పెరిక జనార్ధన్ మృతి చెందడంతో పీసీసీ ప్రధానకార్యదర్శి నగేష్‌రెడ్డి ఆదివారం పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు సాయికుమార్, సర్పంచ్ లతా భూషణ్, పాష, రవి, రాజన్న, శ్రీనివాస్, లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు.

టిక్కెట్లు అమ్ముకున్న చరిత్ర వారిది

- ఎమ్మెల్సీ కవితపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించం
- ఎంపీ అర్వింద్‌పై నగర మేయర్ దండు నీతూకిరణ్ ధ్వజం



మాట్లాడుతున్న మేయర్ దండు నీతూకిరణ్

నిజామాబాద్‌నాగారం: ఎంపీ అర్వింద్ తండ్రి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకుని సూట్ కేసులు మోసిన చరిత్ర వారిదని నగర మేయర్ దండు నీతూ కిరణ్ ఆరోపించారు. ఎంపీ అర్వింద్ అభివృద్ధిపై దృష్టి సారించకుండా ఎమ్మెల్సీ కవితపై నిరాధార ఆరోపణలు చేయటం అలవాటుగా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కవితపై అవినీతి ఆరోపణలు చేస్తే భయపడేవారు ఎవరూ లేరన్నారు. ఈడీ విచారణ సంస్థలను ఆమె ధైర్యంగా ఎదురుకున్నారని గుర్తు చేశారు. కేంద్రంలోని అన్ని సంస్థలు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను కొనియాడుతూ ఉత్తమ అవార్డులను అందిస్తే బీజేపీకి చెందిన నాయకులు అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కవిత ఎంపీగా ఉన్న సమయంలోనే పెద్దపల్లి, కరీంనగర్ రైల్వే లైన్ పనులు చేశారని, మాధవ్‌నగర్ రైల్వే వంతెన పనులకు కృషి చేయడమే కాకుండా కేంద్రీయ విద్యాలయాలను తీసుకువచ్చారని గుర్తు చేసారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు, ఆదివాసులపై జరుగుతున్న ఆఘత్యాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపీ అర్వింద్ ఎక్కడ పోటీ చేసినా ప్రజలు ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు విజయలక్ష్మి, కార్పొరేటర్లు పంచరెడ్డి నర్సుబాయ్ మధుల, ఉమారాణి, హేమలత, సవిత, సుధా, బట్టు రాఘవేందర్, కో ఆప్షన్ మెంబర్ చంద్ర కళ, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షురాలు గంగామణి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు చాంగుబాయ్, నూడా డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, నాయకులు దండు చంద్రశేఖర్, అరుణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రూ. 2.66 కోట్లతో సెంట్రల్ లైటింగ్

- త్వరలో డిచ్‌పల్లికి డిగ్రీ కాలేజి మంజూరు
- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



డిచ్‌పల్లిలో సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి నుంచి డిచ్‌పల్లిలోని 44వ నంబర్ జాతీయ రహదారి వరకు రూ.2.66 కోట్లతో చేపట్టనున్న సెంట్రల్ లైటింగ్, డివైడర్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో మాత్రమే 15 కిమీ సెంట్రల్ లైటింగ్, డివైడర్ ఉందన్నారు. సెంట్రల్ లైటింగ్, డివైడర్ అభివృద్ధి పనుల కోసం సుడా ద్వారా అదనంగా రూ.1.20 కోట్లు మంజూరు కానున్నట్లు వెల్లడించారు. వ్యాపారులు అంగీకరిస్తే డిచ్‌పల్లి రైల్వే స్టేషన్ నుంచి ఆర్మూర్ వెళ్లే (సీఎంసీ) రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. డిచ్‌పల్లి క్లస్టర్ ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణులు నిజామాబాద్ వెళ్లే పని లేకుండా డిచ్‌పల్లిలో ఉచిత వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఉచిత విద్యుత్ అందుతోందా అంటూ సెలూన్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు డిచ్‌పల్లికి త్వరలో డిగ్రీ కాలేజి మంజూరు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, గజవాడ జైపాల్, తారాచంద్, కృష్ణ, మహేందర్‌రెడ్డి, డాక్టర్ షాదుల్లా, అమీర్, సాయిలు, అంజయ్య, ఆర్‌అండ్‌బీ డీఈ సుధీర్, ఏఈ మనోహర్ పాల్గొన్నారు.

బాలగంగాధర్ తిలక్‌కు నివాళి



నిజామాబాద్‌లో బాలగంగాధర్ తిలక్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నేతలు



నకాష్ యువజన సేవా సమితి ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌నాగారం: జాతీయోద్యమపిత లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా ఆదివారం నగరంలోని దుబ్బ చౌరస్తాలో బీసీ సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాయవార్ రాజేశ్వర్, నాయకులు దామోదర్ మహేంధర్‌గౌడ్, గోవర్ధన్‌చారి, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నకాష్ యువజన సేవా సమితి ఆధ్వర్యంలో..

ఖలీల్‌వాడి: నకాష్ యువజన సేవా సమితి సభ్యుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నగరంలోని తిలక్ గార్డెన్‌లో బాలగంగాధర్, ఆజాద్ చంద్రశేఖర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన సేవా సమితి సభ్యులు నవీన్, చంద్రశేఖర్, వినయ్, సచిన్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల మంజూరులో విఫలం



మాట్లాడుతున్న తాహెర్ బిన్ హందాన్

ఖలీల్‌వాడి: డబుల్ బెడ్రూం ఇళ్లను మంజూరు చేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలం చెందిందని పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్ అన్నారు. ఆదివారం నగరంలోని 29, 54 వార్డుకు చెందిన 150 మంది యువకులు, మహిళలు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతోందన్నారు. కాంగ్రెస్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవవేణు, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి, సీనియర్ నాయకులు బాడ్సి చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై కేంద్రం జోక్యం చేసుకోవాలి



మాట్లాడుతున్న సీపీఐ, సీపీఎం నాయకులు



సమావేశంలో పాల్గొన్న బహుజన ప్రతినిధులు

ఖలీల్‌వాడి: మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసాకాండను నిరసిస్తూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నగరంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయా పార్టీల కార్యదర్శులు సుధాకర్, రమేష్‌బాబు తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ అధికారంలో ఉన్న మణిపూర్ రాష్ట్రంలో తమ రాజకీయ ప్రయోజనాల కోసం రెండు గిరిజన తెగల మధ్య ఆధిపత్య పోరు కోసం విభేదాలను సృష్టించి అరాచకాలు జరుగుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో సీపీఐ, సీపీఎం నాయకులు వై.ఓమయ్య పి.ముత్యాలు, రఘురాం, కటారి రాములు పాల్గొన్నారు.

ఖలీల్‌వాడి: మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరి మహిళలను నగ్నంగా ఊరేగించడం అనాగరిక చర్య అని బీఎల్‌ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పేర్కొన్నారు. అందుకు నిరసనగా సోమవారం నిజామాబాద్‌లో బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ నిర్వహించాలని ఆదివారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో తీర్మానించారు.

డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె



మోపాల్‌లో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు, కారోబార్లు

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగిస్తామని యూనియన్ అధ్యక్షుడు ధర్మానంద్ పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలకేంద్రంలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 18వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ధర్మానంద్ మాట్లాడుతూ జీపీ కార్మికులు చేసిన సేవలు మరువలేనివని, కానీ వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడి వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. స్వీపర్లకు రూ.15,600, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు రూ.19,500 వేతనం చెల్లించాలని, సిబ్బంది అందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్‌చేశారు. ప్రమాదబీమా రూ.10లక్షలు, సాధారణ మరణానికి రూ.5లక్షల బీమా చేయించాలని, లేకుంటే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు, కారోబార్లు శ్రీనివాస్, మహిపాల్, శ్రీను, సావిత్రి, దశరథం, భూలక్ష్మి, అజయ్, పోశెట్టి, అరుణ్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీలకు రూ. లక్ష రుణం

బోధన్‌టౌన్: మైనారిటీలను ఆర్థికంగా ఆదుకోవడానికి బ్యాంకు లింకేజీతో సంబంధం లేకుండా సీఎం కేసీఆర్ రూ. లక్ష రుణం అందించడం అభినందనీయం అని ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ తెలిపారు. నియోజకవర్గంలో వెయ్యి యూనిట్లు మంజూరు చేశారని వెల్లడించారు. అదేవిధంగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసేందుకు సీఎం సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. బోధన్, సాలూర, ఎడపల్లి, రెంజల్, నవీపేట్ మండలాల్లో సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవన నిర్మాణాలకు రూ. 50 కోట్లు, బోధన్ బల్దియా లో అభివృద్ధి పనులకు రూ. 25 కోట్లు, తండాల్లో రోడ్లు, కమ్యూనిటీ భవనాల కోసం రూ. 11 కోట్లు, ఈద్గా, చర్చి నిర్మాణాలను రూ. 10 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో రెండు వరుసల రోడ్లు నిర్మాణానికి రూ.66.30 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు.

ఆధ్యాత్మికం

ఘనంగా తీజ్ ఉత్సవాలు



ఇందల్వాయి: మండలంలోని ఇందల్వాయి తండా, గండి తండాల్లో గిరిజనులు ఆదివారం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ ఆశీస్సులు గిరిజనులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తండాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్, నాయకులు రాయ్‌సింగ్, ఒడ్డె రాజు, సుధాకర్, వెంకట్ రెడ్డి, ఎల్‌ఐసీ గంగాధర్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో ప్రముఖుల పూజలు



ఇందల్వాయి: మండలంలోని తిర్మన్‌పల్లి ఎల్లమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, సినీ హీరో శివాజీ సతీమణి శ్వేత ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు నర్సాగౌడ్, ప్రవీణ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

రేటు పెంచే వరకు పాత మెనూ ప్రకారం భోజనం

ఖలీల్‌వాడి: స్లాబ్‌రేట్ పెంచే వరకు ఎండీఎం పాత మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ అన్నారు. ఆదివారం నగరంలోని నాందేవ్‌వాడలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. గోవర్ధన్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు నిర్వహించిన సమ్మె ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి జూలై నుంచి రూ.మూడు వేల వేతనం అమలు చేస్తామని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ గంగాధర్, ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, సుజాత, పర్వవ్వ, రజియా బేగం, గంగమణి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన శిబిరానికి తరలిరావాలి

నవీపేట: అభ్యుదయ గ్రామీణ వికాస సంఘం, ఆర్య సమాజం ఆధ్వర్యంలో ఈనెల 30న నిర్వహించనున్న ఏక దివషీయ దేశభక్తి సహిత ఆధ్యాత్మిక చింతన శిబిరం నిర్వహణకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం నవీపేటలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రతినిధులు గంజి సాయన్న, నాంపల్లి వసంత్, నరేంద్రశేఖర్, రాజారెడ్డి, సంజీవ్‌రెడ్డి, ధీరేంద్ర మహారాజ్, ఆర్య సమాజ్ ప్రతినిధులు విజయ్, తిరుమల శ్రీనివాస్, పద్మ పాల్గొన్నారు.

'కార్మిక గర్జన' పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): తెలంగాణ ప్రజల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో కార్మిక హక్కుల సాధన కోసం వచ్చే నెల 4న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న కార్మిక గర్జన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆదివారం బోర్గాం(పి)లో ఆవిష్కరించారు. యూనియన్ నాయకులు సుమలత, లలిత మాట్లాడుతూ బీడీ కార్మికులందరికీ జీవన భృతి ఇవ్వాలని, కేజీబీవీలో పని చేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి, ఆరోగ్య, ఉద్యోగ భద్రత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.లలిత, అమూల్య, స్వరూప, కోతూరి పద్మ, రామవ్వ, నర్సక్క, రుక్మిణి, కళ్యాణి పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు



నిధుల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి: మండలంలోని మెంట్రాజ్‌పల్లి, మాల సంఘం భవనం, గొల్లపల్లిలో మాదిగ సంఘం, ఘన్‌పూర్‌లో మాల, మాదిగ సంఘ భవనాల నిర్మాణాల కోసం రూ. 7.50 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ వెల్లడించారు. అదేవిధంగా డిచ్‌పల్లిలో బంజారా భవన్ నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేశారు. నిధులు డిచ్‌పల్లి మండల కేంద్రంలోని బంజారా భవన్ నిర్మాణం కోసం రూ.20లక్షలు నిధులను ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మంజూరు చేశారు. ఈ మేరకు నిధుల మంజూరు పత్రాలను ఆయా కుల సంఘాల ప్రతినిధులకు ఆదివారం ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో డిచ్‌పల్లి జెడ్పీటీసీ దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు అమీర్, ఎంపీటీసీ సాయిలు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన ఉండాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని కింగ్స్ ఫంక్షన్ హాల్ అంకం హాస్పిటల్, మైనార్టీ ప్రాక్టీషనర్స్, మైనార్టీ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. గైనకాలజీ, ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్, యురాలజీ, డెంటల్, న్యూరో, క్యాన్సర్ తదితర వాటికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు భానుప్రియ, కొండ సంతోష్, బిజ్జు శబరినాథ్, విజయలక్ష్మీ, చైతన్య, శిరీష, ధర్మసాగర్, జగదీష్ పాల్గొన్నారు.

హన్మంతు సేవలు మరువలేనివి



ఆర్మూర్‌టౌన్: జిల్లాలో ఎంతో మంది హాకీ క్రీడాకారులను తయారు చేసిన ఘనత రిటైర్డ్ పీడీ హన్మంతుకు దక్కుతుందని హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి అన్నారు. ఆర్మూర్‌లో ఆదివారం హన్మంతు సంతాప సభ నిర్వహించి నివాళులర్పించారు. వివిధ క్రీడల అసోసియేషన్ సభ్యులు విద్యాసాగర్‌రెడ్డి, సదమస్తు రమణ, మల్లేష్‌గౌడ్, గంగామోహన్ చక్రు, ఉమా మహేశ్వర్‌రెడ్డి, శ్యామ్,రవీంధర్,యూత్ క్లబ్‌సభ్యులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	77,600
22 క్యారెట్స్	56,240		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	130	క్యాప్సికం	60	80
బెండకాయ	40	60	గాజరుగడ్డ	35	60
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	70	100
దొండకాయ	15	30	దోసకాయ	20	40
బీర్నీసుకాయ	70	100	ఆలుగడ్డ	17	30
కాకరకాయ	35	60	గోబిగడ్డ	15	30
వంకాయ	15	30	గోబిపువ్వు	35	50
పాలకూర	40	60	బీట్‌రూట్	30	50
మెంతికూర	60	80	కరివేపాకు	40	60
కొత్తిమీర	40	60	చామగడ్డ	40	60
పుదీనా	40	60	గోరుచిక్కుడు	40	60

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఓపెన్‌హైమీ(ఇంగ్లీష్)2డీ-10.00. 7.00.10.30 హిడింబ(తెలుగు)-1.30 సామజవరగమన(తెలుగు)-4.30
స్క్రీన్-2	బేబి-2023(తెలుగు)-10.00.4.40 ఓపెన్‌హైమీ(ఇంగ్లీష్)2డీ-1.10 హిడింబ(తెలుగు)-7.40 సామజవరగమన(తెలుగు)-10.30
స్క్రీన్-3	హిడింబ(తెలుగు)-10.20 బేబి-2023(తెలుగు)-1.00.7.30. 10.40 ఓపెన్‌హైమీ(ఇంగ్లీష్)2డీ-4.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బార్బీ(ఇంగ్లీష్)-10.35 హెర్‌చాప్టర్-1(తెలుగు)-1.15 బేబి(తెలుగు)- 3.40.7.10. 10.40
స్క్రీన్-2	ఓపెన్‌హైమీ(ఇంగ్లీష్)-10.30.2.30. 6.30.10.30
స్క్రీన్-3	బేబి(తెలుగు)-10.40 బార్బీ(ఇంగ్లీష్)-2.10.7.40 అన్నపూర్ణ ఫొటో స్టూడియో(తెలుగు)-4.50 మిషిన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-10.20
స్క్రీన్-4	హత్య(తెలుగు)-10.50 7.30 సామజవరగమన(తెలుగు)-1.35 హిడింబ(తెలుగు)-4.35.10.15

దేవి	మహావీరుడు(తెలుగు)
నటరాజ్	హత్య(తెలుగు)
లలితామహల్	సామజవరగమన(తెలుగు)
విజయ్	బేబి